

ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న ప్రత్యేక స్టాల్స్
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- కలెక్టర్ దీపక్ కుమార్ దీపక్



కలెక్టరేట్ వద్ద జెండా ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్



మాట్లాడుతున్న కలెక్టర్



చిన్నారుల నృత్య ప్రదర్శన



జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల క్రైం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): 76వ గణతంత్ర వేడుకలను జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంచిర్యాల పట్టణం బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జరి గిన కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్క రణలో కలెక్టర్ కుమార్ దీపక్‌తోపాటు డిప్యూటీ కలెక్టర్ మోతీలాల్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్‌ఆశిష్‌తోపాటు జిల్లాలోని అధికారులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా కలెక్టర్ అభివృద్ధికి సంబంధించి ప్రసంగించారు. ప్రభుత్వం గణ తంత్ర వేడుకల సందర్భంగా ప్రజాసంక్షేమం కోసం నూతన రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇంది రమ్మ ఇండ్లు, ఆత్మీయభరోసా పథకాల అమలు కు శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందిస్తోందన్నారు. ఈ పథకా లపై ప్రత్యేకదృష్టి సారిస్తూ నిరంతరం కొనసా గించి అర్హతగల ప్రతిఒక్కరికీ వర్తింపజేయడమే ప్రభుత్వముఖ్య ఉద్దేశమన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం ద్వారా సుమారు 14కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వం 200యూనిట్ల లోపు వినియోగదారులకు సుమారు41కోట్ల 40లక్షల రాయితీని అందజేసిందన్నారు. జిల్లాలో రుణమాఫీ పథకం కింద 64వేల493మంది రైతులకు 543కోట్ల రుణమాఫీ చేశామన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తామ న్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ లను పెంచడం లక్ష్యంగా ఇప్పటివరకు 556 ఎకరాలకు అనుమతి పొంది 356ఎకరాలకు మొక్కలు పంపామన్నారు. వైద్య,ఆరోగ్యశాఖతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లలో 2730 మంది లబ్ధిదారులకు చెక్కులను మంజూరు చేశామన్నారు. పింఛన్‌దారులకు నవంబర్ 2024కు గాను ఆసరా పెన్షన్ కింద 29కోట్ల79 లక్షలు మంజూరు చేశామన్నారు. జిల్లా ఉపాధి కల్పనకార్యక్రమంలో 16205మంది వివరాలను నమోదు చేసుకోగా 12జాబ్ మేళాల ద్వారా 105 మందికి ఉపాధి కల్పించామన్నారు. జిల్లాలో సింగరేణి కంపెనీలు, రోడ్లు, రైలు వ్యవస్థ, నీటి పారుదల శాఖ అభివృద్ధిలో ప్రత్యేక భూమిక పోషిస్తున్నాయన్నారు. జిల్లాలో గూడెం, ఎల్లం పల్లి, కవ్వాల్ అభయారణ్యం, గాంధారి ఖిల్లా, గాంధారి వనం ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు..

గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యా లు ఎంతో అలరించాయి. ముఖ్యంగా సబ్బెపల్లికి చెందిన విద్యార్థులు వినూత్న రీతిలో దేశభక్తిపై నేటి సమాజం ఎలా చెడిపోతోంది అనే అంశం పై చేసిన ప్రదర్శన చూపరులను ఎంతో ఆకట్టు కున్నాయి. జైభీంపాటతో చిన్నారి నృత్యాలు అల రించాయి. అంతేకాకుండా దేశభక్తికి సంబంధిం చిన నృత్యాలు, పిరమిడ్లతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

- అదనపు కలెక్టర్ మోతీలాల్

మంచిర్యాల కలెక్టరేట్: మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరే ట్‌లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను మోతీలాల్ ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఔన్నత్యా నికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటేశ్వర్‌రావు, హరీష్ రాజ్, ఏవో రాజేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మహనీ యుల జీవిత ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం జన్మభూ మినగర్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, అనిల్, శ్రీనివాస్, జంగు, పాషా, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

శకటాల ప్రదర్శన..

వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు ప్రజలను ఆకర్షించాయి. ముఖ్యంగా ఆర్టీసీ, ఫైర్, బాలరక్షక్, 102,108లతోపాటు అటవీశాఖ శక టంపై విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

స్టాల్స్ ప్రదర్శన..

వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అటవీశాఖ, రవాణా శాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, మిషన్ భగీరథ, దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలను పరిశీలించారు.

మంచిర్యాల క్రైం: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. వేడుకల్లో భాగంగా పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ జెండా వంద నం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు సునీత కిషన్, బొల్లం భీమయ్య, పెంట రజిత పాల్గొన్నారు.

డీసీపీ కార్యాలయంలో: మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఎగ్గడి భాస్కర్ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఏసీపీ కార్యా లయంలో ఏసీపీ ప్రకాష్ జెండాకు వందనం సమర్పించారు. సీఐ కార్యాలయంలో సీఐప్ర మోద్‌రావు, ట్రాఫిక్‌సీఐ సత్యనారాయణ, ఎస్సై లు, సిబ్బంది పాల్గొని వందనం స్వీకరించారు.

ఊరూ.. వాడా.. రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

బెల్లంపల్లి: పట్టణంలోని కోర్టు ఆవరణలో సివిల్ జడ్జి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీని వాస్‌రావు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉపా ధ్యాయులు, అధికారులు జెండా వందనం చేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో, బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు జెండా ఎగరవేశారు.

మిగతా 5లో..

ఉత్తమ సేవలకు అవార్డులు..

గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికార యంత్రాంగంతో పాటు సిబ్బందికి ఉత్తమ సేవలు అందించి నందుకు గాను కలెక్టర్ కుమార్‌దీపక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అద నపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, డిస్ట్రిక్ మెడి కల్ అండ్‌హెల్త్ ఆఫీసర్, కోఆపరేటీవ్ ఆఫీసర్ సంజీవరెడ్డితోపాటు కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్ అరవింద్, డిప్యూటీ తహసీల్దార్ మోతీరాం, సీనియర్ అసి స్టెంట్ రాజలింగు, సీనియర్ అసిస్టెంట్ జశ్వంత్, జూనియర్ అసిస్టెంట్ సరస్వతి, జూనియర్ అసిస్టెంట్ సీసీ కిరణ్, ఆఫీస్ సబార్డినేట్ జేసీ లచ్చయ్య, ఆఫీస్ సబార్డినేట్ లక్ష్మణ్‌తో పాటు పోలీసుశాఖలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, రామగుండం ఏసీపీ సురేందర్‌రావు తోపాటు రెవెన్యూ, జిల్లా పరిషత్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్, అన్నిశాఖల అధికా రులకు సుమారు 178ప్రశంసా పత్రాలను అందించారు. వీరందరు ఉత్తమ సేవలు చేసినం దుకు ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి పట్టణంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నస్పూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, పక్కన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



శ్రీరాంపూర్: గౌరవ వందనం స్వీకరిస్తున్న జీఎం



పోలీసు వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్‌లో రాజీవ్‌చౌరస్తా వద్ద వందనం సమర్పిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



మందమర్రి టౌన్:మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కమిషనర్



దండేపల్లిలో విద్యార్థుల ర్యాలీ



శ్రీరాంపూర్‌లో జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా

- మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన-రామ్‌లాల్‌గిల్డా



మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

చెన్నూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రామ్‌లాల్‌గిల్డా అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమా వేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల పదవీ కాలంలో తనకు సహకరించిన పట్టణ ప్రజలు, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులకు రుణపడి ఉంటానన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు గర్వంగా ఉందన్నారు. అనంతరం కౌన్సిలర్లను, మున్సిపల్ సిబ్బం దిని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, జడ్పీ మాజీవైస్‌చైర్మన్ రాజీరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కమిషనర్ మురళీకృష్ణ పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాగా ఆత్మీయవీడ్కోలు సమావేశం కాం గ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మధ్య రసా భాసగా జరిగింది. మాజీఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాన్‌లోకల్ అని కాంగ్రెస్ నాయ కులు ప్రస్తావించడంతో ఇరుపార్టీల నాయ కుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది.

విద్యుత్‌శాఖ ఉద్యోగులకు ప్రశంసాపత్రం అందజేత

గర్మిళ్ళ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను మంచిర్యాల జిల్లాను ఐదోస్థానంలో నిలిపిన విద్యుత్‌శాఖ ఈడీఈ వేణుగోపాల్‌తో పాటు జేఏవో విజయ్‌కుమార్, ఎఫ్ఎం యూనస్‌ను పారామీటర్స్ ఆఫ్ బెస్టు ఆఫీస ర్లుగా ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ సీఎండీ విద్యుత్ శాఖ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్‌ఆఫ్‌ఆపరేషన్ అశోక్ కుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వీరితో పాటు సబ్ ఇంజనీర్ రవీందర్, లైన్‌మెన్స్ రజినికాంత్, రమేష్, టెస్టర్ శ్రీనివాస్, ఎఎల్ఎం సందీప్‌లు కూడా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా ఏడీ, ఏఈ

లక్షెట్టిపేట: మండలప్రజలకు ఉత్తమ సేవలను అందించిన లక్షెట్టిపేట విద్యుత్‌శాఖ ఏడీ ప్రభాకర్‌రావు, ఏఈ గణేశ్‌ను నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపినీ ఉత్తమ ఉద్యో గులుగా ఎంపిక చేసింది. ఆదివారం గణతం త్ర దినోత్సవంలో భాగంగా వరంగల్‌లోని విద్యుత్‌భవన్‌లో ఇద్దరు ఉద్యోగులకు సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి బెస్ట్ ఆఫీసర్ అవార్డును అందజేసి అభినందించారు. అవార్డు అందుకన్న ఏడీ, ఏఈలను విద్యుత్‌శాఖ సిబ్బంది అభినందించారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి: ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

గర్మిళ్ళ, జనవరి,26(ఆంధ్రజ్యోతి): పనులు నాణ్యతతో చేపట్టాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గోదావరి తీరాన నూతనంగా నిర్మిస్తున్న మహాప్రస్థానం పనులను ఎమ్మెల్యే నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను శివరాత్రిలోపు పనులు పూర్తిచేసి వినియోగం లోకి తీసుకురావాలన్నారు. పనుల్లో వేగం పెంచి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్ల మహేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై కళా ప్రదర్శన



మల్కెపల్లిలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కాసిపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు వ్యాపించకుడా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వ ర్యంలో కళాప్రదర్శన నిర్వహిచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం మండలంలోని కొండా పూర్, ధర్మారావుపేట, మల్కెపల్లి గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రజలం దరూ ఆరోగ్యంపై నిర్లక్ష్యంవహించ వద్ద న్నారు. ఈగలు, దోమలు లేని పరిసరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మలేరియా, డెంగ్యూ మెదడువాపు మొదలైన వ్యాధులను నివారించడంపై ఆటపాటల ద్వారా అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకా రులు లావుడ్య రమేష్, ముల్కాల మురళీ, మామిళ్ల లచ్చన్న, గొడిశెలకృష్ణ, రామటెంకి రాజీ తిరుపతి, కృష్ణ, వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మంజూరు పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండలంలోని జైత్‌పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామ రైతుసభలో భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లాంఛనంగా సీఎం రేవెంత్‌రెడ్డి ప్రారంభించారని చెప్పారు. వంద శాతం అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందజేస్తా మన్నారు.ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి అర్హులైన వారిక వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌పీ చిత్తరంజన్, పీఏసీఎస్ చైర్మ న్ జాబిరె పెంటు, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీ డీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో అజీజోద్దిన్, గిర్దావార్ మాజీద్, ఏవో గోపికాంత్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలం మాలినిలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారుల నుంచి వివిధ పథకాల మంజూరు కోసం దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ నిరంతరం ఉంటుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని మార్లవాయిలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాల పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావ్ మండల ప్రత్యేక అధికారి గుణ్వంత్‌రావ్ పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): అర్హులందరికి సంప్షేమ పథకాలు అందజేస్తామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆదివారం మండలం లోని కోటారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఇత్మీ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో అంజద్‌పాషా, నాయకులు మునీర్ అహ్మద్, లక్ష్మణ్‌రావు, కుసుంరావు, బుచ్చన్న, చరణ్, రవినాయక్, నాగేష్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

కౌటాల(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు పథకాలను మండలంలోని నాగెపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారాం, ఎంపీడీఓ ప్రసాద్, తహసీల్దార్ మష్కూర్ అలీ, ఏఓ ప్రేమలత, విశ్వనాథ్, నానయ్య, గంగారాం పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు పథకాలను మండలంలోని మేట్‌పల్లి గ్రామంలో ప్రారంభించి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం, తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ బక్కయ్య, ఏఓ గిరీష్, ఎస్సై రాములు పాల్గొన్నారు.



కెరమెరిలో పత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్,(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవింద్‌పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు డీఆర్‌వో లోకేశ్వర్ హాజరై లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. 150 మందికి ఇళ్లకు, ఆత్మీయ భరోసా కింద 26 మందికి, 38 మందికి రేషన్ కార్డులకు సంబంధించిన ప్రొసిడింగ్‌లను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆలీబిన్ అహ్మద్, తహసిల్దార్ రోహిత్, ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి జ్యోతి, మాజీ సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

దహెగాం(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు అర్హులకు అందిస్తామని మాజీ జడ్పీటీసీ శ్రీరామారావు అన్నారు. ఆదివారం దహెగాం మండలంలోని దిగిడ గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సజీవన్, తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ రాజేందర్, రమేష్, ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని లోడ్పల్లి గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభించి అర్హులైన వారికి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రభాకర్, ఎంపీడీఓ ఆల్బర్ట్, ఎస్సై కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భూమేశ్వర్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారం భించిన నాలుగు పథకాలను బెజ్జూరు మండలంలోని సుష్మీర్‌లో తహసీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధకారి నదీం, ఎంపీడీవో గౌరి శంకర్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఏపీఓ రాజన్న, కార్యదర్శి భాగ్యలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్, నాయకులు శ్రీవర్ధన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి,(ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. ఆదివారం మండలంలోని బాబాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కౌటాలలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న అధికారులు



ఆసిఫాబాద్‌లో పత్రాలు అందజేస్తున్న డీఆర్‌వో లోకేశ్వర్

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

లక్షెట్టిపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చందారం గ్రామానికి చెందిన మిల్కూరి మల్లేష్ అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు లక్షెట్టిపేట ఎస్సై సతీష్ ఆదివారం తెలిపారు. నిందితుడు ఈనెల 25న రంగపేట గ్రామానికి చెందిన ఆవునూరి రాజయ్య అనే అతని పొలంను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశాడు. ఎందుకు ధ్వంసం చేస్తున్నావని బాధితుడు ప్రశ్నించగా నిందితుడు కులం పేరుతో దూషిస్తూ రాజయ్యను పొలంలోని బురదలో నెట్టివేశాడు. ఈ విషయంపై బాధితుడు ఫిర్యాదు చేయగా మల్లేష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

క్షుద్ర పూజల పేరిట మోసం

- ఏడుగురిపై కేసు, నలుగురు అరెస్టు, పరారీలో ముగ్గురు

నస్పూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): క్షుద్రపూజలు నిర్వహించి డబ్బు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి పూజల పేరిటమోసం చేసిన సంఘటన నస్పూర్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయగా ఇందులో నలుగుర్ని ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. క్షుద్రపూజలు చేస్తే కోట్ల రూపాయల డబ్బు సంపాదించవచ్చని మంచిర్యాల పట్టణానికి చెందిన మాదంశెట్టి ప్రభంజన్‌కు రంజిత్, బాలకృష్ణ మాయమాటలు చెప్పి నమ్మబలికారు. తమకు మహారాష్ట్రకు చెందిన దైవిక శక్తులు కలిగిన పూజారి తెలుసునని దైవాన్ని ఆవాహన చేసుకుని డబ్బుల వర్షం కురిపిస్తాడని, దీని కొరకు రూ.రెండు లక్షలు ఖర్చు అవుతుందన్నారు. పూజల ద్వారా సులభంగా సంపాదించుకోవచ్చని నమ్మించారు. వాళ్ల మాటలు నమ్మిన ప్రభంజన్ డబ్బుతో ఈనెల 24న రాత్రి 11 గంటలకు స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ చెందిన ఐత సత్యనారాయణ ఇంటికి వెళ్లాడు. అక్కడ అప్పటికే పూజారి శీతల్ దత్తాత్రేయ కొరవి ఝాదవ్, దెబ్బటి కిషన్, దంతెల ప్రభాకర్, ఎరిసి ప్రశాంతి, రంజిత్, బాలకృష్ణ ఉన్నారు. అదే రోజు రాత్రి రెండు గంటల సమయంలో పూజలు ప్రారంభించారు. పూజలు చేస్తుండగా ప్రభంజన్‌కు నమ్మకం కుదరక అనుమానం వచ్చి డబ్బు తీసుకుని వెళ్లిపోయే ప్రయత్నం చేయగా అందరూ అడ్డుకుని చంపుతామని బెదిరించారు. ప్రాణ భయంతో డబ్బు వారికి ఇచ్చి తప్పించుకుని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయం చెప్పి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఎస్సై సుగుణాకర్ తెలిపారు. శీతల్ దత్తాత్రేయ కొరవి ఝాదవ్ (కొల్హాపూర్-మహారాష్ట్ర), దెబ్బటి కిషన్(సీతారాంపల్లి-నస్పూర్),ఐత సత్యనారాయణ (ముత్యాల-వెల్గటూరు, జగిత్యాల, ప్రస్తుతం హౌసింగ్‌బోర్డు కాలనీ-నస్పూర్), ఎరిసి ప్రశాంతి(శివ వీధి టవర్ సర్కిల్-జగిత్యాల)ను అరెస్టు చేసినట్లు తెలిపారు. దంతెల ప్రభాకర్ (నర్సింగపూర్- జైపూర్), రంజిత్, బాలకృష్ణ (మంచిర్యాల)లు పరారీలో ఉన్నరని.. వారి కోసం గాలింపు జరుపుతున్నట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు.

వీధి కుక్క దాడిలో బాలుడికి గాయాలు

పెంచికలపేట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోట్లగూడ గ్రామంలో ఆదివారం పిచ్చి కుక్కల దాడిలో జాడి అంకుల్ అనే చిన్నారికి గాయాలయ్యాయి. బాలుడు ఇంటి బయట ఆడకుంటుండగా వీధి కుక్క దాడి చేయడతో కంటి, చెవి, కణతల భాగంలో గాయాలయ్యాయి. కుటుంబీకులు వెంటనే బాలుడిని కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మంచిర్యాలకు తరలించారు.



గాయపడిన జాడి అంకుల్

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

బెజ్జూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం కుంటల మానేపల్లి గ్రామానికి చెందిన బోర్కుట్ ఏమ్మాజీ(49) ఆదివారం పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్సై మోహన్ నాయక్ తెలిపిన ప్రకారం.. ఎమ్మాజీ కొంత కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. తరుచూ ఇంట్లో గొడవలు పడుతున్నాడు. శనివారం కూడా మద్యం తాగి రావడంతో గొడవ జరిగింది. దీంతో పురుగుల మందు తాగాడు. కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మందకృష్ణకు అవార్డు రావడం గర్వకారణం

మందమర్రి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణమని రిటైర్డు కార్మికులు కొము రయ్య, నాయిని శంకర్‌లు తెలిపారు. మందకృష్ణకు అవార్డు వచ్చిన సందర్భంగా ఆదివారం స్వీట్లు పంపిణీ చేశారు.

జెండా ఆవిష్కరించలేదని ఫిర్యాదు

కాగజ్‌నగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించలేదని కాంగ్రెస్ నాయకులు సీఐ రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు.

2కే రన్ విజయవంతం

వాంకిడి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వాంకిడి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 2కే రన్ విజయవందమైంది. ఉదయం 10 గంటలలకు నిర్వ హించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్‌అలీ, గిర్దావార్ మాజీద్, ఏఎస్సై పోశెట్టి, బీఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్, అంబెద్కర్ యువజన సంఘం నాయకలు దుర్గం ప్రశాంత్, విలాస్, రాజెంద్రప్రసాద్, హంసరాజ్ తదితరులు పాల్గొని యువతను ప్రోత్సహించారు. 2కే రన్‌లో ప్రతిభ కనబర్చిన యువకులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.

పల్లకి ఊరేగింపు

సిర్పూర్(యు), జనవరి 26 (ఆంధ్రజ్యోతి):మండలంలోని మహగాంలో ఆదివారం సంత్ సురోజీ బాబా మహరాజ్ పల్లకిని విధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా సంత్ సురోజీ బాబా మహరాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహగాం గురుదేవ్ సేవాశ్రమ్ పీఠాధిపతి కైలాస్ మహరాజ్ మాట్లాడుతూ అధ్యాతికతతో సమాజంలో శాంతి నెలకోంటుందన్నారు. సంత్ సురోజీ మహరాజ్ చూపించిన మార్గంలో మనందరం నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతలకు చెందిన మహరాజ్‌లు హాజరై ప్రవచనాలు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆత్రం పద్మబాయి, మెస్రం భూపతి, మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, మడావి యదవ్‌రావు, ఆత్రం ఆనందరావు,ఆత్రం రాజెశ్వర్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

బెజ్జూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ భూమేశ్వర్ అన్నారు. మండలంలోని మర్తిడి గ్రామంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరి శంకర్, నాయకులు బషరత్‌ఖాన్, లక్ష్మీనారాయణ, వెంకన్న, వహజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ భూమి పూజ

దహెగాం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ దండె విఠల్ ఆదివారం భూమి పూజ చేశారు. ఇట్యాల, కోత్మీర్, లగ్గాం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల దిశ మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జయలక్ష్మి సురేష్, గణపతి, శ్రీరామరావు, సత్యనారాయణ, శ్రీనివాస్, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట (ఆంధ్రజ్యోతి): పెంచికలపేట మండలంలో ఆదివారం ఎమ్మెల్సీ దండె విఠల్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎల్కపల్లిలో సీఈ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గంగపుత్రలకు భనం మంజూరు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పల్లెల దిశ మార్చడమే లక్ష్యమన్నరు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, కృష్ణ, రాజన్న, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

వాంకిడి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభత్వ ఆసుపత్రి మైదానంలో నిర్వహిస్తున్న గోల్డెర్ కప్ క్రికెట్ పోటీలను మాజీ సర్పంచు బండె తుకారాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా పోటీలు నిర్వహించుకోవాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై తల్లి తండ్రుల పేరుతో పాటు మండల పేరును నిలబెట్టాలన్నారు. మండల కేంద్రంలోన యువకులు వివిద రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తూ మండలంలోని క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, బీఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ ఎంపీటీసీ మారుతి, జాగృతి నాయకుడు కిరిమిల్ల వినోద్, నిర్వహకులు పాగిడే సాయి, అబ్బు, సాయినాథ్, చంద్రశేఖర్, షఫిక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ సర్పంచు తుకారాం

యూనియన్ల ఆధ్వర్యంలో జెండా వేడుకలు

శ్రీరాంపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, సహాయ కార్యదర్శి కొమురయ్య, హెచ్‌ఎంఎస్ కేంద్ర కార్యదర్శి గోల్ల సత్యనారాయణ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి వి. అనిల్ రెడ్డి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దుర్గం లక్ష్మణ్, నేముల బాలయ్య, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, అశోక్, టీబీజీకేఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు జెండాను ఎగురవే శారు. బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్ రావు, యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, సత్తయ్య, రమేష్, గోపినాయక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. శ్రీరాం పూర్ ఓసీపీపై నిర్వహించిన వేడుకల్లో పీవో శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. మేనే జర్ బ్రహ్మాజీ రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సంక్షేమాధికారి శంకర్, ఉత్తమ ఉద్యోగులు పాల్గొన్నారు.

మందమర్రి, (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని గనుల, డిపార్టుమెంట్ల వద్ద జెండాలను ఆవిష్కరించారు. గాంధీ చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను జీఎం దేవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతే ధ్యేయంగా సింగరేణి కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్మిక శ్రేయస్సే ధ్యేయగా పని చేస్తున్నామని తెలిపారు.



విద్యుత్ కేంద్రాలతో ఎస్టీపీపీ ఆదర్శం

జైపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దేశంలోని విద్యుత్ కేంద్రాలకే జైపూర్ ఎస్టీపీపీ ఆదర్శంగా నిలుస్తోందని ఈడీ ఇన్‌చార్జి కె శ్రీనివాసులు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈడీ జాతీయ జెండాను ఎగురవేసి, ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో యూనిట్-2 క్యాపిటల్ ఓవర్ హాలింగ్‌ను పూర్తి చేసుకుందన్నారు. ఇప్పటి వరకు ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్(పీఎల్‌ఎఫ్) 72.27 శాతం నమోదు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు జెఎన్ సింగ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే కార్మికులకు హక్కులు

శ్రీరాంపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం వల్లనే కార్మికులకు హక్కులు సంక్రమించాయని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పీ 1 గనిపై వేడుకలు నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు జె. శంకర్ రావు, గరిగె స్వామి, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతి రాజు, ప్రధాన కార్యదర్శి మారేపల్లి బాబు పాల్గొన్నారు.

కళాకారులకు సీఎండీ సన్మానం

మందమర్రి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాకు చెందిన కళాకారులను ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల కోలిండియా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ప్రత్యేకంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గోల్డ్ మెడల్ సాధించడం మామూలు విషయం కాదన్నారు. సింగరేణి ప్రగతి వ్యాపించేలా తమ ప్రతిభతో రాణిస్తున్నారన్నారు. సింగరేణి కళాకారులు వెన్నుముకలా నిలుస్తున్నారని అభినందించారు. రానున్న రోజుల్లో అవార్డులు సాధించి సింగరేణి కీర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, ప్రభాకర్, హేమంత్, డేవిడ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యంగా సాగాలి

శ్రీరాంపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సంస్థ చైర్మన్ ఎన్ బలరాం ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి ఉద్యోగులు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యంగా ముందుకు సాగాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. దేశంలోని వివిధ సంస్థలకు అవసరమైన బొగ్గును సింగరేణి అందిస్తోందన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో వార్షిక లక్ష్యం 24వ తేదీ వరకు 66.40 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా, 50.85 మిలియన్ టన్నులు సాధించినట్లు చెప్పారు. భూగర్భ గనులు 89శాతం, ఓసీపీలు 80 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ఈ ఏడాది సాధించాల్సిన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కారుణ్య నియామకాల్లో భాగంగా 3592 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 268 మందికి ఏకమొత్తం అందించామని, 17 మందికి ఎంఎంసీ చెల్లించినట్లు చెప్పారు. ఆరుగురు దివ్యాంగులకు ఉద్యోగాలు ఇచ్చామ న్నారు. సీపీఆర్ఎంఎస్ క్రింద 9120 మందికి మెడికల్ కార్డులు అందజేశామన్నారు. బొగ్గు ఉత్పత్తికి 45 ఎస్‌డీఎల్ యంత్రాల వినియోగిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 1432 హెక్టార్లలో 19 లక్షల 80 వేల 971 మొక్కలు నాటినట్లు చెప్పారు. సీఎస్ఆర్‌లో భాగంగా 11.31 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నామన్నారు. సేవా సమితి ద్వారా 619 మంది మహిళలకు వృత్తి శిక్షణ ఇప్పించి ఆర్థిక స్వావలంబన సాధించామన్నారు. రెండు వేల మందికి బీపీ, షుగర్ మందులు అందిస్తున్నామని, రోజుకు 60 మందికి ఫిజియోథెరపీ సేవలందిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థలో శ్రీరాంపూర్ ఏరియాకు ప్రత్యేకస్థానం ఉందని, అత్యధిక బొగ్గు ఉత్పత్తి ఇక్కడే జరుగుతోందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేశారు. ముందుగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, రక్షణ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు ఎల్. మాలతి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఆర్‌పీ ఓసీపీ పీవో శ్రీనివాస్, ఇందారం ఓసీపీ పీవోఓ ఏవీ రెడ్డి, డిప్యూటీ సీఎంఓ రమేష్‌బాబు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మీ, వివిధ విభాగాల అధిపతులు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ కార్మికులను సన్మానించిన జీఎం దేవేందర్



మాట్లాడుతున్న జీఎం సూర్యనారాయణ

● అదనపు ఉత్పత్తితోనే అభివృద్ధి

మందమర్రి టౌన్, (ఆంధ్రజ్యోతి): ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కు సం బంధించి ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలతో పాటు అదనపు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగాలని ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన ఎస్అండ్‌పీసీ గౌరవ వంద నం స్వీకరించారు. అనంతరం ఉత్తమ కార్మికులనువారి కుటుంబ సభ్యులను సన్మానించి అవార్డులు అంద జేశారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయప్ర సాద్, కేకే 1 గ్రూపు ఏజెంట్ రాందాస్, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లిలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



మంచిర్యాలలో జాతీయ జెండాతో చిన్నారులు



నెన్నెలలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సబ్బ రమేష్



చెన్నూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మల్లికార్జున్

ఘనంగా గణతంత్ర వేడుకలు

(3వ పేజీ తరువాయి..)

పట్టణంలో జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీసు శాఖ సహకారంతో నిత్య జనగనమన కార్యక్రమాన్ని పూర్తిచేసుకొని కాంటాచౌరస్తా వద్ద 40 అడుగుల జాతీయజెండాకు ఏసీపీ రవికుమార్ జెండా వందనం చేశారు. బెల్లంపల్లి పాఠశాల విద్యా ర్థులు వంద మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

దండేపల్లి/నెన్నెల/జైపూర్/చెన్నూరు/వేమనపల్లి/భీమిని/కాసిపేట/ తాండూరు/భీమారం/మందమర్రి రూరల్: మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లో, పీఏసీఎస్‌లల్లో, ట్రాన్స్‌కో, వ్యవసాయశాఖ, ఐకేపీ, పశువైద్యశాల, కస్తూర్బా విద్యాలయంలో, ఆయాపార్టీల నాయకులు, కులసంఘాలు, యువజన సంఘాలు, వర్తకవ్యాపార సంఘాలు, విద్యా సంస్థల్లో జాతీయజెండాలను ఎగురవేశారు. అనం తరం పాఠశాలలోని విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుతులు ప్రధానం చేశారు.

నస్పూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంవద్ద కమిషనర్ చిట్యాల సతీష్ జెండాను ఆవిష్కరించారు. వివిధవిభాగాల్లో ఉత్తమప్రతిభ కనరిచిన30 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. సీసీసీ కార్నర్ వద్ద, సింగరేణి రిటైర్డ్ కార్మికుల కార్యాలయం వద్ద జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణుతోపాటు వివిధవార్డులకు చెందిన కౌన్సిలర్లు ఆయా వార్డుల్లోని కూడళ్లవద్ద జెండాలను ఎగుర వేశారు. బీఆర్ ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీఎమ్మెల్యే బాల్కసుమన్, తెలంగాణతల్లిచౌరస్తా వద్ద మాజీఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నస్పూర్‌కాలనీపార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు సబ్బయ్య జెండాలను ఎగుర వేశారు.

లక్సెట్టిపేట: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దిలీప్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరేందర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణఅధ్యక్షుడు ఆరీఫ్, బీజేపీ ఆధ్వర్యంలో వీరమల్ల హరిగోపా ల్‌రావు, జాతీయ జెండాలని ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

శ్రీరాంపూర్: త్రివర్ణపతాకం ర్యాలీతో ప్రతి ఒక్కరిలో జాతీయస్ఫూర్తి కలుగుతుందని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ కాలనీలోని విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ జక్కిన రమేష్, ప్రిన్సిపాల్ జహిదా బేగం ఆధ్వర్యంలో 300మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థులు ఆదివారం ర్యాలీనిర్వహించారు. ర్యాలీ చివరలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ర్యాలీతో ప్రజలకు గణతంత్ర దినోత్సవంపై అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ ఇబ్రహీం, జక్కిన రాజేందర్, విద్యాసంస్థల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాల జిల్లాకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసగృహం వద్ద ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీఎమ్మెల్యే దివాకర్‌రావు జాతీయ జెండాను ఎగురవేసి బీఆర్ఎస్ పార్టీనాయకులతో కలిసి గౌరవ వందనం చేశారు. టీఎన్జీవోభవన్లో సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి జాతీయ జెండాను ఎగురవేసి సంఘం నాయకులతో గౌరవవందనంచేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పోన్నమల్లయ్య, సంఘం నాయకులు బాపురావు, సతీష్‌కుమార్, రాణి, శ్రీనివాస్, రామ్‌కుమార్, తిరుపతి, అంజయ్య, పద్మలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో సీఐశశిధర్‌రెడ్డి జెండా ఆవిష్కరిం చారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌రమేష్ జాతీయజెండా ఆవిష్కరించారు. ఏఐటీయూసీ కార్యాలయంలో నాయకులు సలేంద్ర సత్యనారాయణ, తదితరులు జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ, హెచ్ఎంఎస్ కార్యాలయాల్లో నాయకులు జెండాను ఆవిష్కరించి చిత్రపటాలకు నివాళులర్పించారు. పట్ట ణంలోని మార్కెట్‌సెంటర్లో, పార్టీ కార్యాలయంలో మాజీఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్ జెండా ఆవిష్కరించారు. బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి చిత్రపటాలవద్ద నివాళుల ర్పించారు. పట్టణంలోని ఆటో యూనియన్ వద్దఅధ్యక్షుడు మొయ్యరాంబాబు ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్టాండ్‌వద్ద ఆటో యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జె రవిందర్, మేడిపెల్లి సంపత్ జెండా ఆవిష్కరించారు. సింగరేణిపాఠశాలలో జాతీయ జెండాను కరస్పాండెంట్, పీఎం శ్యాసుందర్ ఆవిష్కరిం చారు. కుల సంఘాలు, ప్రజావెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అజీ మోద్దీన్ ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల్లో చిన్నారుల నృత్యాలు అలరించాయి.

హాజీపూర్: మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఘణంగా రిపబ్లిక్‌డే వేడుకలు జరిగాయి. తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సురేష్, 13వ బెటాలియన్‌లో కమాండెంట్ రాములు, జిల్లారవాణాశాఖ కార్యాలయంలో డీటీవో సంతోష్‌కుమార్, గ్రామాల్లో పంచాయతీ కార్యద ర్శులు, స్పెషల్ ఆఫీసర్లు జెండాను ఆవిష్కరించారు.

ఉత్తమ ఉద్యోగ అవార్డులు అందుకుంది వీరే..

మంచిర్యాల క్రైమ్, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : వివిధశాఖలలో ఉత్తమసేవలు అందించినందుకుగాను ప్రశంసాపత్రాలు ఇస్తున్నవారిలో.. **మంచిర్యాల రెవెన్యూ డివిజన్:** జైపూర్ తహశీల్దార్ కె. వనజ, ఆర్డీఓ ఆఫీస్ డీఏఓ కె. రమేష్, నాయబ్ తహశీల్దార్ లక్సెట్టిపేట్ అతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆర్డీఓ ఆఫీస్ పద్మశ్రీ, సర్వేయర్ ఆశిశ్ కుమార్, ఆఫీస్ సబార్డినేట్ రాజం. **బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్:** తహశీల్దార్ కల్పన సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్, గిర్దావర్ ఖాలిక్, జూనియర్ అసిస్టెంట్ రాజమణి, ఆఫీస్ సబార్డినేట్ దుర్గయ్య. **జిల్లా పరిషత్:** ఎంపీడీవో మోహన్, సూపరింటెండెంట్ దేవేందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ కొండయ్య, జూనియర్ అసిస్టెంట్ ముబీన్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, టైపిస్ట్ స్వామి, రికార్డ్ అసిస్టెంట్ రమేష్, ఆఫీస్ సబార్డినేట్ రాజేశ్వరి. **వైద్య ఆరోగ్య శాఖ:** పీహెచ్‌సీ వేమనపల్లి రాజేశ్, మందమర్రి పీహెచ్‌సీ ప్రియభవాని, స్టాఫ్‌నర్స్ శివరంజని, ఎంపీహెచ్ఏ పద్మ, ఎంపీహెచ్ఏ శోభారాణి, ఆశా కార్యకర్త సంపూర్ణ. **జిల్లా ప్రధాన ఆస్పత్రి:** గైనకాలజిస్ట్ డాక్టర్ స్వస్తిక జైశ్వాల్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వరుణ్ కుమార్, ఫార్మాసిస్ట్ వినయ స్నేహలత. **రూరల్ వాటర్ సప్లై:** ఏఈఈలు శ్రీనాథ్, మనోజ్ కుమార్. **జిల్లా కోశాగారం:** సీనియర్ అకౌంటెంట్ విజయ్ కుమార్, జూనియర్ అకౌంటెంట్ రేఖ. **జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్:** హెచ్‌డబ్ల్యూవో రాజు. **డీఆర్‌డీఏ:** ఎంపీడీవో శశిరేఖ, ఏపీఓ బాలయ్య, టిఏ అనూష, సీఓ ఏఏ అరుణ్ కుమార్. **రవాణా శాఖ:** ఎంవీఐ రంజిత్ కుమార్, కానిస్టేబుల్ రవికుమార్, హోమ్‌గార్డ్ నాగరాజు. **జోనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇంటలిజెన్స్:** హెడ్ కానిస్టేబుళ్లు సత్తయ్య, లక్ష్మణ్, మల్లయ్య. **డిగ్రీ కళాశాల:** అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, కుమారస్వామి. **ఎక్సైజ్‌శాఖ:** కానిస్టేబుళ్లు రసాద్, రాజేందర్. **విద్యావిభాగం:** సూపరింటెండెంట్ సత్యనారాయణ, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేట్ శంకరయ్య, సూపరింటెండెంట్ ఆఫ్ నారాయణ హైస్కూల్ జాటోత్ విహాన్‌రాం. **ఆర్ అండ్ బీ:** డిప్యూటీ ఈఈ రమేష్, ఏఈఈ అనూష. **యానిమల్ హస్బెండరీ:** వీఏఎస్ పవన్ కుమార్, వీఏ సత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్ మహబూబ్ అలీ. **ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్:** ఎఫ్ఎస్ఓలు సతీష్ కుమార్, రేవతి, ఎఫ్‌బీఓలు సఫియా బేగం, లాల్‌బాయి, రాజేందర్, సంధ్య, మహిపాల్, సీనియర్ అసిస్టెంట్ మిర్జా నజీర్ బేగ్, జూనియర్ అసిస్టెంట్ ఎండీ అజర్. **కమర్షియల్ టాక్స్:** జూనియర్ అసిస్టెంట్ ప్రణయ్ రాయ్. **అడల్ట్ ఎడ్యుకేషన్:** వలంటీర్‌గోపిక. **ప్లానింగ్ విభాగం:** డిప్యూటీ ఎస్ఓ రాజేందర్, ఎంపీఎస్ఓ సత్తయ్య. **పబ్లిక్ రిలేషన్ విభాగం:** పబ్లిసిటీ అసిస్టెంట్ ఎం. సునిల్ కుమార్. **జిల్లా ఎస్‌సి కార్పొరేషన్:** సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం. **బీసీడబ్ల్యూఓ:** జూనియర్ అసిస్టెంట్ నరేష్, హెచ్‌డబ్ల్యూఓ సరిత. **మిషన్ భగీరథ:** ఏఈఈ మాధురి, ఏఈ దివ్య. **డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్:** అంగన్‌వాడీ ఆయా క్రిష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, సునీత, బేటీ బచావో స్టూడెంట్స్ కేంద్రియ విద్యాలయం నుంచి హాసిని, దీప్తిత, ఆరాధన, ఉమెన్ కానిస్టేబుల్ మంగా. **అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్:** ఎంఏఓ మహేందర్, ఏఈఓ రుక్సర్ సుల్తానా, ఆఫీస్ సబార్డినేట్ కిషన్, **జూనియర్ అసిస్టెంట్ రామయ్య.** సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్: సర్వేయర్ దినేష్, డిప్యూటీ సర్వేయర్ మంజుల. **లీడ్ బ్యాంక్:** సీనియర్ మేనేజర్ రాజజేశ్, చీఫ్ మేనేజర్ ఇందాల్. **సివిల్ సప్లయ్స్:** డీఆర్‌పీ రామస్వామి, టైపిస్ట్ రాజు. **ఎంప్లాయిమెంట్ డిపార్ట్‌మెంట్ :** సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ కుమార్. **నస్పూర్ మున్సిపాలిటీ:** కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్. **విద్యుత్ శాఖ:** సీనియర్ లైన్‌మెన్ రాంగోపాల్ రెడ్డి, లైన్‌మెన్ తిరుపతి, ఆర్టిషియన్ నవీన్ కుమార్, ఏఎల్ఎం మల్లికార్జున్, సబ్ ఇంజనీర్ యశ్వంత్, సబ్ ఇంజనీర్ రమ్యశ్రీ తదితరులున్నారు.



అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్



స్వయం సహాయక సంఘాలకు చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకుంటున్న సర్వేయర్ ఆశిష్







ప్రశంసాపత్రం అందుకుంటున్న మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ వెంకటేశ్వర్, ఏసీపీ రవికుమార్







ప్రశంసాపత్రం అందుకుంటున్న జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేశ్వర్, గైనకాలజిస్ట్ స్వసికా జైశ్వాల్

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

మండలాల్లో లబ్ధిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాల ధ్రువపత్రాలను అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



దండేపల్లి మండలం ధర్మరావుపేటలో లబ్దిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



కోటపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

హాజీపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలం దరికీ సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం ర్యాలీగ్రామంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ప్రారంభించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలను అర్హులకు అందించి పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లా డుతూ సంక్షేమఫలాలు, ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు అందరికి లబ్ధిచూకూరేలా చూస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటామనే వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈజీఎస్ కూలీలకు నిబంధనల మేరకు సోమవారం వారివారి ఖాతాల్లో ఆరువేల రూపాయల చొప్పున జమఅవుతాయని అన్నారు. ఎస్సీఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు, బీసీలకు ఇందిరమ్మ ఇంటి కింద 5 లక్షల రూపాయలు మంజూరు అవుతాయన్నారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలోని నిరుపేద అర్హులకు ప్రతీ సంక్షేమ పథకం అందుతుందని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించి రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. ర్యాలీ, నాగారం, గడ్‌పూర్, చిన్నగోపాల్‌పూర్ గ్రామాల్లోని ప్రజలకు, గిరిజనులకు అండగా నిలుస్తామన్నారు. ఈ నాలుగు గ్రామాలంటే తనకు ఇష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇక్కడే పథకాలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మ, డీఆర్డీవో కిషన్, తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండే, పలువురు నాయకులు, ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట రూరల్/దండేపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం లక్సెట్టిపేట మండలంలోని కొత్తూర్‌గ్రామంలో, దండేపల్లి మండలం ధర్మరావు పేటలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొ ని మాట్లాడారు. ఈరోజు నుంచి ప్రతీరోజు ఈపథ కాలు అమలులో ఉంటాయని ఇప్పుడు రాకుంటే ఇకరాదు అనే ఆలోచన ఎవరూ పెట్టుకోకూడదన్నారు. రాని వాళ్లు తక్షణమే సంబంధిత కార్యాల యాల్లో దరకాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్ కార్డులతోపాటు ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రొసీ డింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్ర మంలో జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆరీఫ్, తహసీల్దార్ దిలీప్‌కు మార్, మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, ఎంపీడీవో సరోజ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్య క్షుడు పింగళి రమేష్, దండేపల్లిలో తెలంగాణ గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరు పతి, మార్కెట్‌కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

కోటపల్లి: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని బొప్పారం గ్రామంలో ఆదివారం నాలుగు సంక్షేమ పథకాల అమలును అధికారులతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురు షోత్తం నాయక్, ఎంపీడీవో లక్ష్మయ్య, తహసిల్దార్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేటలో ఆది వారం నిర్వహించిన ప్రజాపాలనలో కొత్తరేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు స్పెషల్ ఆఫీసర్ రవూఫ్ ఖాన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ సబ్బ రమేష్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయ కులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని గంగిపెల్లి గ్రామంలో ప్రజాపాలనలో ఆత్మీయభరోసాకు 35మంది, ఇంది రమ్మ ఇళ్లకు 65మంది, రేషన్‌కార్డులకు 127మంది, రైతు భరోసాకు 412మందికి మంజూరుపత్రాలను జడ్పీ సీఈవో గణపతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహశీల్దార్ వనజారెడ్డి, ఎంపీవో శ్రీపతి బాపు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యా సాగర్, వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌సన్, ఈజీఎస్ పీవో బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న సంక్షేమపథకాలు అర్హులందరికీ చేకూరు తాయని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదికలో సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హతప త్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం లో ప్రత్యేకాధికారి దుర్గా ప్రసాద్, తహసిల్దార్ జోత్స్న, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: మండలంలోని పొక్కూరులో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా 66మంది లబ్దిదారులకు, నూతన రేషన్ కార్డులు 37మందికి, రైతు భరోసా పథకంకింద 704మంది లబ్ధిదారులకు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్‌అలీ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండలంలోని కల్లెంపల్లిలో రేషన్ కార్డులు 19మందికి, ఇందిరమ్మ ఇళ్లు 109మందికి, రైతు భరోసా పథకంలో 152 మందికి, ఆత్మీయ భరోసా 7లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఇన్‌చార్జీ ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో సత్యప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్‌కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని బుగ్గగూడంలో 38 మందికి ఆత్మీయ భరోసా, 211 మందికి రైతు భరోసా, 38మందికి రేషన్ కార్డులు, 125 మందికి ఇందిరమ్మ ఇళ్ల అర్హత పత్రాలను మండల ప్రత్యేక అధికారి సాంబశివరావు అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ భోజన్న, ఎంపీవో శేఖ్ సఫ్దర్‌అలీ, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, ఏపీవో నవీన్‌కుమార్, అధికారులు లక్ష్మినారాయణ, సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాండూర్: అర్హులైన ప్రతీ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. ఆదివారం తాండూర్ మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో రైతుభరోసా 186, ఆత్మీయ భరోసా 36, రేషన్ కార్డులు 37, ఇందిరమ్మ ఇళ్లు 70 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అంజయ్య, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, డీటీ ప్రసాద్, ఏవో సుష్మ, ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం: మండలంలోని దాంపూర్ గ్రామంలోని లబ్ధిదారులను మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన, ఎంపీడీవో మధుసూదన్, తహసిల్దార్ సదానందం ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా రైతు భరోసాకు గ్రామ వ్యాప్తంగా 312మంది ఉండగా 81మందికి రైతు భరోసా పత్రాలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 41మందికి గాను 22మందికి, ఇందిరమ్మ ఇళ్లు 130మందికి గాను 12, రేషన్‌కార్డులు 16 మంది లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు.

మందమర్రి రూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు అర్హత పత్రాలను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి, తహసిల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్, ఆర్ఐ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యం మనదేశానికి బలమని, భిన్న సంస్కృతులు, భాషలు, సాంప్రదాయాలు, వస్త్రధారణ మనందరికీ గర్వకారణమన్నారు. గణతంత్ర దినోత్సవంసందర్భంగా సరిహద్దులను కాపాడే సైనికులు, అన్నం పెట్టే రైతులు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు.

ఉత్క్రష్ట సేవా పతకం...

2020 సంవత్సరంలో పోలీస్ విధులలో ఉత్తమప్రతిభ కనబరిచిన ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ మంథని రాజేందర్, హోంగార్డు రాధాకృష్ణ, గిరీష్‌కుమార్, సప్తపతి కిష్టయ్య, అతి ఉత్కృష్ట సేవాపతకాలు పొందిన హోంగార్డులు కనుకుంట్ల శివరాం, ఇటుకల సమ్మయ్య, జూల ఓదెలు, కోత రాజేశం, మహ్మద్ సాదిక్ అలీ, 2024 సంవత్సరంలో అతి ఉత్కృష్ట సేవాపతకం పొందిన ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, బీ రవీందర్ రావు, పీ శ్రీనివాస్‌గౌడ్‌లకు సీపీ పతకాలు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సీ రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి కృషి

- అర్హులందరికీసంక్షేమ ఫలాలు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- జిల్లాలో జెండా ఎగురవేసిన అధికారులు, నాయకులు



జాతీయజెండాను అవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ, ఎమ్మెల్యేలు



ప్రసంగిస్తున్న కలెక్టర్ వెంకటేష్

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎంతో మంది త్యాగధనుల కృషి ఫలితంగా పొందిన స్వేచ్ఛస్వాతంత్రాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా సమగ్రాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. 76వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం త్రివర్ణపతాకాన్ని ఎగుర వేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు రేషను కార్డుల జారీ వంటి నాలుగు నూతన కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు అందించేందుకు నిర్ణయించిందని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను ప్రారంభి చామని చెప్పారు. ప్రతి ఎకరానికీరూ. 12వేలు రైతు భరోసా కింద అం దించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో 51,523 మంది రైతులకు రూ. 465.84 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,441 మంది రైతుల నుంచి 9850 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి రూ. 40.96 లక్షల బోనస్‌ను చెల్లించామని చెప్పారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద కనీసం 20 రోజులు ఉపాధి హామీ కూలీగా పని చేసిన భూమిలేని రైతుకూలీ కుటుంబం జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి నిర్ణయించింద వివరించారు. అర్హులను గ్రామసభల ద్వారా గుర్తించి అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నియోజక వర్గానికి 3,500 ఇళ్ల మంజూరు చేశామని తెలిపారు. చేయడమే లక్ష్యంగా జిల్లాలో ఐదు మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు నిర్ణయించగా మూడు క్యాంటీన్లను ప్రారం భించామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు ప్రభాకర్ రావు, చిత్తరంజన్, డీఎస్పీలు రామనుజం, కరుణాకర్, కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్, మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ ఛైర్మన్ ఆలీబీన్ అహ్మద్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు..



గణతంత్ర వేడుకలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన అకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ బాలికలు, టీఎస్ మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, నల్లుపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేపట్టిన నృత్యాలు, యోగ విన్యాసాలు అలరించాయి. అలాగే వేడుకల్లో పలు శాఖలకు చెందిన శకటాలను అందంగా ముస్తాబు చేశారు. అగ్నిమాపక, టీజీ ఆర్టీసీ, 108, 102 తదిత ర శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థులకు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశంస పత్రాలను అందజేశారు.

స్టాళ్ల పరిశీలన:

గణతంత్ర వేడుకల్లో భాగంగా అయా శాఖలకు సంబంధించిన స్టాళ్ల ను ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ, గిరిజ న సంక్షేమం, జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యశాఖ, అటవిశాఖ, ఉద్యానవనశాఖ, పశుసంవర్ధకశాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలు పరిశీలించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా..

జిల్లాలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ప్రకటించిన అవార్డును ఆదివారం గణతంత్ర వేడుకలలో భాగంగా ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ద్వారా అందుకున్నారు.

వాడవాడలా ఎగిరిన జెండా

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాతీయ జెండాను అవిష్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, కోర్టు అవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పోలీసు సబ్ డివిజ న్ కార్యాలయంలో ఏఎస్పీ చిత్తరంజన్ జెండా ఎగరవేశారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఫాతిమా కాన్వెంటుతో పాటు పలు చోట్ల ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిత్యాన్నదాన సత్రంతో పాటు పలు చోట్లు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, అలాగే మార్కెట్ ఏరియాలో మాజీ ఇన్‌చార్జి జడ్పీ ఛైర్మన్ కోనేరు కోనప్ప, స్థానిక మార్కెట్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, స్థానిక లారీ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్, ఫిష్ మార్కెట్ సమీపంలో ఎంఐఎం నాయకులు, రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీఆర్ ఎస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా జెండా ఎగురవేశారు. ఎస్పీఎం మిల్లు యూనిట్ హెడ్ ఎ.కె. మిశ్రా, స్వర్న మేనేజర్ రీనా బిల్వాల్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రాంమోహన్‌రావు సీఐ బుద్ద స్వామి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్, పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ రియాజ్ అలి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏవో గోపిచంద్, ఎంఈవో శివచరణ్‌కుమార్, పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ ఆడ బీర్షావ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి సీఐ రమేష్ పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్



జెండా ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్ర మాల్లో తహసీల్దార్ ఉదయ్‌కుమార్, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈవో కుడ్మేత సుధాకర్, ఎస్సై రామకృష్ణారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి/సిర్పూర్(టి)/దహెగాం/కెరమెరి/పెంచికలపేట/కౌటాల/ బెజ్జూరు/చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): తిర్యాణి, సిర్పూర్ (టి), దహెగాం, కెరమెరి, పెంచికలపేట, కౌటాల బెజ్జూరు, చింతలమానేపల్లి మండాలల్లో వాడవాడలా జెండాలు ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ శ్రీనివాస్, తహసీల్దార్ కవిత, ఎస్సై రాజు, ఎంఈవో శ్రీనివాస్, ఎంపీడీవో రాజేందర్, . ఎంపీడీవో అంజద్‌పాషా, ఎస్సై విజయ్, ఏఓ యుగేందర్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎస్సై కొమురయ్య తహసీల్దార్ మష్కూర్ తహసీల్దార్ భూమేశ్వర్, ఎస్సై ప్రవీణ్, తహసీల్దార్ మునావర్‌షరీఫ్, ఎంపీవో సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ జయరాజు, ఏఎస్సై మను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



కెరమెరిలో జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ దత్తు ప్రసాద్



జెండాకు వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



వాంకిడిలో గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ రియాజ్‌అలీ



కాగజ్‌నగర్‌లో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప



కలెక్టర్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



తిర్యాణిలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సూర్యప్రకాష్



రెబ్బెనలో ఆర్మీ జవాను డ్రెస్‌లను ధరించిన చిన్నారులు







ఆసిఫాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు, చింతలమానేపల్లిలో జెండా ఎగురవేస్తున్న అధికారులు, కాగజ్‌నగర్‌లో గణతంత్ర వేడుకల సందర్భంగా చిన్నారుల ప్రదర్శన, సిర్పూర్(టి)లో 130 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతలు వీరే..



ప్రశంసాపత్రం అందుకుంటున్న డీపీవో భిక్షపతిగౌడ్

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 26(ఆంధ్ర జ్యోతి): జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆయాశాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

పంచాయతీరాజ్‌శాఖలో భిక్షపతిగౌడ్, డీపీవో, ఖాజా అజీజుద్దీన్, కె అంజన్న, పి రమేష్, ఎన్ రాజేశ్వర్, జి శంకర్, షేక్ గౌసోద్దీన్, ఎం శాంతయ్య, ఎన్ సాయిబాబా, **రెవెన్యూశాఖలో** ఎస్ సాయన్న, ఎ రాములు నాయక్, జె జితేందర్, కె మృత్యుంజయ, గౌరంగ్ మండల్, సుమతి, శ్రీనివాస్, షేక్ జమీర్, రేగుంట మల్లయ్య, బాపు **పోలీసుశాఖలో** ఆర్ ప్రభాకర్‌రావు, బి రామనుజం, ఎ కరుణాకర్, బుద్దె స్వామి, ఎల్పుల రమేష్, సీహెచ్ రాణా ప్రతాప్, కె అంజన్న, ఎస్ వెంకటేష్, డి మహేందర్, కె ప్రవీణ్ కుమార్, సీహెచ్ గంగన్న, జగన్ మోహన్, ఓదేలు, కిరణ్‌కుమార్, సంతోష్, రాకేష్, నివాస్, రాజేష్, కిరణ్‌కుమార్, తిరుమల, విశ్వేశ్వర్, గోవింద్‌రావు, విజయ్‌కుమార్, మధుకర్, పాం డురంగ్, మారుతి, సుధాకర్, సునీత, సంఘవి, నిరోషా ప్రశం సాపత్రాలు అందుకున్నారు. **ఇంటలిజెన్స్ విభాగంలో** కుమారస్వామి, సంతోష్, తిరుమన్, సతీష్ **ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో** సతీష్‌రెడ్డి, మహేష్‌కుమార్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్‌లో నవీన్, రాజ్ కుమార్, దిలీప్ పే అండ్ అకౌంట్స్ శాఖలో జె వెంకటేశం, రాష్ట్ర అడిట్ డిపార్ట్‌మెంట్‌లో ఎం శంకరయ్య అందుకున్నారు. **సివిల్ సప్లయిలో** జామేష్‌కుమార్, **పౌర సంబంధాలశాఖలో** పాషఖాన్, గొడిసెల బాపు, **సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌లో** అర్ జయరాం **మత్స్యశాఖలో** కె శ్రీనివాస్ **మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో** డాక్టర్ చెన్న కేశవరావు, డాక్టర్ మెహిరిన్, డాక్టర్ ఆర్ కీర్తి, మహలక్ష్మి, కాంతలీల, సాయిలత, గంగాదేవి, లక్ష్మి, సులోచన, ఎం అర్చన, ఎండి యూసుఫ్‌కు ప్రశంసాపత్రాలు అందజేశారు. **పశు సంవర్ధక శాఖలో** డాక్టర్ శ్రావణ్ **ముఖ్య ప్రణాళిక విభాగంలో** ఎన్ విజయ్‌కుమార్, పి కళ్యాణ్‌కుమార్ **ఎస్సీ డెవలప్‌మెంట్, కార్పొరేషన్‌లో** డి దేవాజీ, పి పుష్పలత, టి సత్యనారయణ, టి శ్రీకాంత్ **బీసీ వెల్ఫేర్‌లో** కె కృష్ణప్రసాద్, ఎ సత్యనారాయణ **గిరిజన సంక్షేమశాఖలో** టి శంకర్, కె రామకృష్ణ, ఎ రాం కుమార్ **మైనార్టీ వెల్ఫేర్‌లో** షాగుఫ్తా ఫిర్‌దోష్, వలీ హైదర్ ఖాన్ **మున్సిపాలిటీలో** కె రాధ, ఎ సుమ, యశ్వంత్ కుమార్, జయరత్నకుమార్ **అటవీ శాఖలో** వి మోహన్‌రావు, పి వెంకట కృష్ణ **వ్యవసాయశాఖలో**. డి మానస, ఎ శివకుమార్, కె రవి కుమార్, ఎం రాముకు అందజేశారు. **హర్టికల్చర్, సెరికల్చర్‌లో** ఎం ప్రేం కుమార్ **మిషన్ భగీరథలో** ఎండి ఇర్ఫాన్ అహ్మ ద్, ఎస్ ఉదయ్‌వీర్ సింగ్ **ఆర్ అండ్ బీ విభాగంలో** టి లక్ష్మి నారాయణ, అజయ్ కుమార్ **రవాణా శాఖలో** డి శంకర్, యు రజిత **నీటిపారుదల శాఖలో** పి దామోదర్, మహమూద్ యూసఫ్‌ఆలీ **విద్యాశాఖలో** ఎం వరప్రసాద్, కె సుమన్ **ఇం టర్ విద్య విభాగంలో** బి రాందాస్, అబ్దుల్ రహీం, ఎస్ శంకర్ **కాలేజ్ ఎడ్యుకేషన్‌లో** డాక్టర్ డి లక్ష్మీనర సింహం, డి జనార్ధన్ అందుకున్నారు.

జిల్లా ప్రజాపరిషత్‌లో వి ప్రవీణ్‌కుమార్, పి సత్యనారయణ, సిహెచ్ వాసుదేవ్, ఎల్ భుపతిరెడ్డి, ఎండి ఫయాజ్ ఆలీ, **ఉపాధికల్పనశాఖలో** పి భాను **విద్యుత్‌శాఖలో** టి రవిందర్, హెచ్ అరుణ్‌కుమార్, అబ్దుల్ ఆసీఫ్, సీ రమేష్, **గ్రామీణాభివృద్ధిశాఖలో** కె రమేష్, ఐ వెంకటరమణ, కె లింగు, జి ఇందిర, కె గీత, డి రోజా, బి రజిత, జి హన్మంతురావు, జె విజయ్‌సింగ్, డి రవి, ఎం మానిక్‌రావు అందుకున్నారు. **బ్యాంకింగ్‌లో** శ్రీపద్ మలియాల, నందన్ జోగా **పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖలో** ఎ రవిందర్, వి స్వామి, **హౌసింగ్ శాఖలో** ఎం హరికృష్ణ మహిళా శిశు సంక్షేమంలో ఎస్ రమేశ్ డి రాణి, డి ప్రవీణ్‌కుమార్, బి పుష్పలత, బి రవికుమార్, బిజే రెబ్‌కా, సోంబాయి, రమదేవి, మంజుల, విజయలక్ష్మి, వనిత, మంగల ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



ప్రభాకర్, ఏఎస్పీ



రమేశ్, సీఐ



రాణాప్రతాప్, టాస్క్‌ఫోర్స్ సీఐ



కే ప్రవీణ్, ఎస్సై



సీహెచ్ గంగన్న ఎస్సై



పాషాఖాన్, డీపీఆర్‌వో ఫొటోగ్రాఫర్



ఎండీ ఇర్ఫాన్ డీఈఈ



రవీందర్, పీఆర్, సూపరింటెండెంట్



అజీజోద్దీన్, ఎంపీవో



వనిత, అంగన్‌వాడీ టీచర్



రమేశ్, సఖి లీగల్‌సెల్ అడ్వైజర్

జర్నలిస్టులు వారధిగా నిలవాలి

ఆసిఫాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల అమలులో జర్నలిస్టులు వారధిగా నిలవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నాఉ. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన భూమిక పోషిస్తుందని కొనియాడారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. కార్యక్రమలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

కవులకు కొదవ లేదు

ఆసిఫాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కొదవ లేదని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ఆవరణలో సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్ర మంలో అదనపు కలెకర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు.